క్లుప్తంగా

వల్లభనారాయణుడికి పూజలు



స్వామి దర్శనానికి వచ్చిన భక్తులు

మందస: ఉద్దానం ప్రాంతమైన భేతాళపురం పంచాయతీ రట్టి గ్రామంలోని మత్స్యవల్లభ నారాయణుడిని భక్తులు దర్శించుకుంటున్నారు. స్వామివారి డోలోత్సవాలు ఈ నెల 20వ తేదీన ప్రారంభంకాగా శుక్రవారం మఖాదర్శనం జరిగింది. ఈ సందర్భంగా చుట్టుపక్కల నుంచి భక్తులు తరవలివచ్చి స్వామికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. కాగా, 23, 24, 25 తేదీల్లో ప్రత్యేకపూజలు, ధ్వజారోహణం, డోలోపూర్ణిమ, సముద్రస్నానం ఉండడంతో భక్తులు భారీగా రానున్నారు. దీంతో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.

సైబర్ సెక్యూరిటీపై అవగాహన



మాట్లాడుతున్న ప్రొఫెసర్ రమేష్

టెక్కలి రూరల్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ధర్మనీలాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్ఎస్ఎస్ యూనిట్-3 సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం సైబర్ సెక్యూరిటీపై స్థానిక ఆదిత్య కళాశాల ప్రొఫెసర్ వై.రమేష్ వలంటీర్లకు, ప్రజలకు అవగాహన కల్పించారు. వైరల్ లింక్‌లు, ప్రమాదకరమైన లింక్‌ల వినియోగం, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. గ్రామంలో ఇంకుడు గుంతలు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.గోవిందమ్మ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సతీష్, ఎన్ఎస్ఎస్ పీడీ వాసుబాబు పాల్గొన్నారు.

కోడ్‌ను ఉల్లఘించవద్దు



పోస్టర్లను తొలగిస్తున్న దృశ్యం

కవిటి: ఎన్నికల కోడ్‌ను ఉల్లఘించవద్దని ఇచ్ఛాపురం ఈఓపీఆర్డీ కె.వి.ఎ.సత్యన్నారాయణ అన్నారు. కొజ్జిరియా, జాడుపూడి, బెలగాం గ్రామాల్లో ఎన్నికల కోడ్ అమల్లో భాగంగా గోడలపై అంటించిన పోస్టర్లను అధికారులు శుక్రవారం తొలగించారు. ఎంసీసీ టీం లీడర్ శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి ఎం.మోహనరావు ఉన్నారు.

మొక్కలను సంరక్షించాలి



మొక్కలు నాటుతున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

మందస: మొక్కలు పర్యావరణానికి నేస్తాలని వక్తలు అన్నారు. పెద్దకేశుపురం, చిన్నకేశుపురం, బంజిరికేశుపురంలలో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. శాతవాహన కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్ 1, 2 ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొక్కలు ఆవశ్యతను వివరించారు. జీవరాశులన్నింటికి ఆక్సిజన్ ఎంతో అవసరమన్నారు. ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని కోరారు. మందస పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మద్దిల సంపత్‌రావు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని కూడా నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవోలు ఎన్.రాంకుమార్, బి.శాంతారావు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.


402 మందికి వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం

వజ్రపుకొత్తూరు: పాతటెక్కలిలో ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. 402 మందికి వైద్య ఆరోగ్య పరీక్షలు చేసినట్లు గోవిందపురం పీహెచ్‌సీ వైద్యాధికారి వాహిని ప్రియాంక తెలిపారు. నిపుణులైన వైద్యులు, సిబ్బందితో ఉచితంగా బీపీ, సుగర్, గుండె, కంటి పరీక్షలను చేసినట్లు తెలిపారు. వైద్యులు వినయ్ కుమార్, మేఘన, సుశీల ఉన్నారు.

నిత్యావసర సరుకులు వితరణ



సరుకులు అందజేస్తున్న సొసైటీ ప్రతినిధులు

వజ్రపుకొత్తూరు: కంబలరాయుడుపేట గ్రామానికి చెందిన పత్రి వెంకటమణ క్యాన్సర్‌తో మృతి చెందారు. ఇతని కుటుంబానికి ఉద్దానం హెల్పింగ్ సొసైటీ ప్రతినిధులు శుక్రవారం రూ. 8 వేలు ఆర్థిక సాయంతో పాటు నిత్యావసర సరుకులను వితరణగా అందించారు. సొసైటీ ప్రతినిధులు తిరుపతి, శివ, తారక్, రాజు ఉన్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి

- ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ నాయకులు



మందస: ప్రచారం చేస్తున్నన్న నాయకులు

మందస: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో గత ఐదేళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఓటేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలను కోరారు. పలాస, టెక్కలి, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో పార్టీ శ్రేణులు శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. మందసలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని వివరించారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని, పార్టీని మళ్లీ విజయపథాన నడిపించాలని కోరారు. మేజరు పంచాయతీగా మందస గత పాలకుల హయాంలో నిర్లక్ష్యానికి గురైందని, నేడు ప్రత్యక్షంగా అభివృద్ధి కనిపిస్తోందన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా డాక్టర్ సీదిరి అప్పలరాజు, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. సర్పంచ్ చెరుకుపల్లి యల్లమ్మ, ఎంపీటీసీ సభ్యుడు కంచి బెహరా, పార్టీ సీనియర్ నాయకుడు గిన్ని తిరుపతిరెడ్డి, యువజన కార్యదర్శి శానాపతి కిశోర్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు సిందిరి జగన్, మట్ట ఆనందరావు, బరాటం జయప్రకాశ్, ఎండ సూరి, హనుమంతు రెడ్డి, సుగ్గు కోటి, బుడగల రవి, తలగాన హరికృష్ణ, పత్రి లచ్చన్న, తారక్, రాయవలస తిరుమలరావు, తలగాన సంతోష్, మట్ట బెనర్జీ, బి.శంకరరావు, కోనారి వెంకటేశ్, పి.రాజు ఉన్నారు.

పలాస: పలాస మండలంలో నాయకులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. అమలకుడియా, వీరభద్రాపురం, లొత్తూరు, తర్లాకోట పంచాయతీ కొత్తూరు తదితర గ్రామాల్లో పర్యటించి ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యేగా డాక్టర్ సీదిరి అప్పలరాజును, ఎంపీగా పేరాడ తిలక్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తమ అభిమానాన్ని మరోసారి చాటిచెప్పాలని కోరారు. పార్టీ సీనియర్ నాయకుడు ఉంగ సాయిక్రిష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టిబాబు, కొర్ల మురళీకృష్ణచౌదరి, దువ్వాడ రవి, దంతం వైకుంఠరావు ఉన్నారు.



పలాస: అమలకుడియాలో ఇంటింట ప్రచారంలో నాయకులు



ఇచ్ఛాపురం: మున్సిపాలిటీలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఇచ్ఛాపురం: పురపాలకసంఘం పరిధిలో ఇంటింటి ప్రచారాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు చేపట్టారు. 1, 2, 8 వార్డుల్లో పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రకాశరావుపట్నాయక్ ఆధ్వర్యంలో వార్డు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు ఇంటింటికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో చేకూరిన లబ్ధిని వివరించి ఓటును అభ్యర్థించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పిరియా విజయ, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌లకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. వార్డు కౌన్సిలర్లు సుగ్గు ప్రేమ్‌కుమార్, పల్లంటి మధుమూర్తి, నాయకులు చాట్ల తిరుపతి, సాలిన బాలాజి ఉన్నారు.

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధి ఐదోవార్డు తాళ్లబద్ర గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. జిల్లా గొర్రెలు, మేకల పెంపకందారుల సహకార సమాఖ్య చైర్మన్ రాపాక చిన్నారావు ఆధ్వర్యంలో కౌన్సిలర్ కర్రి మాధవరావుతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. రానున్న ఎన్నికల్లో పలాస అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యేగా సీదిరి అప్పలరాజును గెలిపించాలని కోరారు. తాళ్లబద్ర, కాలనీ, నీలాపురం, ఉప్పరపేట తదితర గ్రామాల్లో కూడా ప్రచారం చేపట్టారు. నాయకులు నీలాపురం నారాయణరావు, రమణరావు, బమ్మిడి శశికుమార్ ఉన్నారు.



కాశీబుగ్గ: తాళ్లబద్ర ప్రచారంలో చిన్నారావు, మాధవరావు తదితరులు



కోటబొమ్మాళి: చిన్నహరిశ్చంద్రపురంలో ప్రచారం చేస్తున్న నాయకులు

కోటబొమ్మాళి: మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరఫున టెక్కలి అభ్యర్థిగా బరిలో ఉన్న దువ్వాడ శ్రీనివాస్, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థిగా పేరాడ తిలక్‌లకు ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమసుందరరాజు, మండల పార్టీ కన్వీనర్ నూక సత్యరాజు కోరారు. హరిశ్చంద్రపురం పంచాయతీ చిన్నహరిశ్చంద్రపురం, బాపన్నపేట, కాకినాడపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. మండల ప్రత్యేక ఆహ్వానితులు రోణంకి మల్లేశ్వరరావు, స్థానిక సర్పంచ్ గురువెల్లి కేశవరావు, ఎంపీటీసీ సభ్యులు బగాది దివాకర్, పూజారి సత్యం, వాన అసిరినాయుడు, బొడ్డు అప్పన్న, బొడ్డు చెంచులు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జి.నాగభూషణరావు, నాయకులు పేడాడ వెంకటరావు, ఎస్.వినోద్, కాల్ల గణపతి, ఏఎంసీ డైరెక్టర్ మెట్ట శాంతారావు, రాంపాత్రుని శివారెడ్డి, మూల మోహన్, మక్క నారాయణరావు ఉన్నారు.

వజ్రపుకొత్తూరు: తోటపల్లి, కొల్లిపాడు, కూర్మానాథపురం గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు పాలిన శ్రీనివాసరావు, మండల ప్రత్యేక ఆహ్వానితులు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్‌తో పాటు పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఎమ్మెల్యేగా సీదిరి అప్పలరాజు, ఎంపీగా పేరాడ తిలక్‌లను గెలిపించాలని కోరారు. సర్పంచ్‌లు తమ్మినాన ఢిల్లీరావు, దున్న బాలరాజు, కర్ని శ్రీను, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తమ్మినాన శాంతారావు, మద్దిల హరినారాయణ, ధర్మారావు, దాలయ్య ఉన్నారు.



వజ్రపుకొత్తూరు: కొల్లిపాడులో ప్రచారం చేస్తున్న నాయకులు

వజ్రపుకొత్తూరు రూరల్: బైపల్లి గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. పలాస నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ సీదిరి అప్పలరాజును రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీటీసీ సభ్యుడు మద్దు పరమేశ్వరి, పార్టీ మండల అధ్యక్షుడు పుక్కళ్ల గురయ్య నాయుడు, మాజీ సర్పంచ్ రమేష్, పార్టీ నాయకులు డొంక విద్యాసాగర్, జోగి అప్పారావు, తిర్రి రాజారావు, జోగారావు, పి.జోగారావు ఉన్నారు.



వజ్రపుకొత్తూరు రూరల్: ప్రచారంలో పార్టీ నాయకులు

వైఎస్సార్‌సీపీలోకి గిరిజన కుటుంబాలు



పార్టీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న నాయకులు

మందస: బసవసాయి పంచాయతీ కుడుమాసింగి గ్రామానికి చెందిన పలు గిరిజన కుటుంబాలు శుక్రవారం టీడీపీ నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరాయి. ఎన్నికల ప్రచారానికి వెళ్లిన క్లస్టర్ ఇన్‌చార్జి గౌడుకురా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగేశ్వర బృందావన్, సవర బాబూరావు, రౌతు దుర్యోధన, కొంకడాపుట్టి సర్పంచ్ మజ్జి కుమార్‌చంద్రలతో వారంతా చర్చించి, ప్రభుత్వం పరిపాలన బాగుండడంతో పార్టీలో చేరడానికి వచ్చామన్నారు. వీరిని కండువాలతో పార్టీలోకి ఆహ్వానించారు. సవర పెద్దసొన్యా, సవర మంగళ, ఘన్నో, గొంగా, నాగేశ్వరరావు తదితర పది కుటుంబాలకు చెందిన సుమారు 45 మంది వైఎస్సార్‌సీపీలో చేరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సవర సొంబారమ్మ, అగ్గున్న శివ, రవి, నీలకంఠం, గోవర్ధన్, ఈశ్వరరావు, గోవింద్ ఉన్నారు.

'వెంటాడుతున్న ఓటమి భయం'

టెక్కలి: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టెక్కలి నియోజకవర్గంలో ఓటమి భయం అచ్చెన్నాయుడును వెంటాడుతోందని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. అందుకే టీడీపీ కార్యకర్తలకే మరోసారి పార్టీ కండువాలు కప్పి ఇతర పార్టీల నుంచి టీడీపీలో చేరుతున్నట్టు ప్రకటనలు చేసుకుంటున్నారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బి.హరి, జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, ఏఎబీ సభ్యుడు పి.వైకుంఠరావు, నాయకులు కె.అజయ్ కుమార్, బి.తులసీరావు విమర్శించారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజల నుంచి టీడీపీకి ఎటువంటి మద్దతు లభించకపోవడంతో సరికొత్తగా ప్రజల్ని మభ్యపెట్టే ఎత్తుగడలు వేస్తున్నారన్నారు. ఇటీవల తొలుసూరుపల్లి పంచాయతీ నుంచి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు టీడీపీలో చేరినట్లు ప్రకటనలు చేశారని, అయితే వారంతా టీడీపీ కార్యకర్తలేనని గుర్తు చేశారు. ఇటువంటి తప్పుడు చేరికల ప్రకటనలతో ప్రజల్ని మభ్యపెట్టే ఆలోచనలు అచ్చెన్నాయుడు మానుకోవాలని హితవు పలికారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో టెక్కలి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

బొడ్డపాడులో నేడు ఉచిత వైద్య శిబిరం



మాట్లాడుతున్న ప్రసన్నలత

కాశీబుగ్గ: బొడ్డపాడు గ్రామంలో శనివారం నిర్వహించనున్న ఉచిత వైద్య శిబిరాన్ని ఉద్దాన ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని పలాస జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మెజిస్ట్రేట్ బి.ఎం.ఆర్.ప్రసన్నలత అన్నారు. కోర్టు ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా హాజరవుతారన్నారు. కిడ్నీకి సంబంధించిన సమస్యలపై క్రియేటివ్ లెవిల్ చెక్ చేసి రోగులకు మందులు అందజేస్తారన్నారు. అనంతరం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిస్తామన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.విశ్వేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ జి.ఎం.ఎస్.అనిల్‌రాజు, ట్రెజరర్ వాకాడ రవి, బి.రవికుమార్ పట్నాయక్, జి.ప్రభాకర్, కోత రజనికుమార్, ఎస్.వెంకటరమణ, సూపరింటెండెంట్ పాణిగ్రహి, సీసీ నారాయణ ఉన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ

ఇచ్ఛాపురం రూరల్: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరి పాలన చేశారని జెడ్పీ చైర్‌పర్సన్, ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ అన్నారు. ధర్మపురం, పూర్ణాటకం గ్రామాల్లో శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అర్హతే ప్రామాణికంగా ప్రజలకు సంక్షేమ పథకాలను చేరువ చేశామన్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. ఎంపీపీ బోర పుష్ప, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దక్కత లోకేశ్వరరావురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి, సర్పంచ్ దుక్క ధనలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు ఆశి మంధాకిని, రాంపత్ని చిట్టిబాబు, పిట్ట బాలయ్య, పిట్ట విశ్వనాథం, ఇసురు యాదవరెడ్డి, పరుశురాం, కాళ్ల దేవరాజు పాల్గొన్నారు.

అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా

- గుడ్‌మార్నింగ్ కార్యక్రమంలో మంత్రి సీదిరి అప్పలరాజు

వజ్రపుకొత్తూరు: ఎమ్మెల్యేగా తనకు మరో అవకాశం ఇస్తే పలాస నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. పెద్దబొడ్డపాడు పంచాయతీ ఉద్దానం కూర్మనాథపురం, కొల్లిపాడు, తోటపల్లి గ్రామాల్లో శుక్రవారం గుడ్ మార్నింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలను కలిసి స్థానికంగా ఉన్న సమస్యలపై చర్చించారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా చేసుకుని ఐదేళ్ల మీఅందరి సేవకుడిగా పని చేశానన్నారు. కొల్లిపాడు గ్రామంలో శతాధిక వృద్ధురాలుతో ముచ్చటించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాలిన శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి తమ్మినేని శాంతారావు, సర్పంచ్ తమ్మినేని ఢిల్లీరావు, పార్టీ నాయకులు మద్దిలి తిరుపతిరావు, గొరకల రామారావు, ఉరిటి కామేశ్వరరావు, కొల్లి భాస్కరరావు, సి.హెచ్.జయరాం ఉన్నారు.

నేడు న్యాయవిజ్ఞాన సదస్సు, వైద్య శిబిరం

కంచిలి: మండల కేంద్రం కంచిలి పీహెచ్‌సీ ఆవరణలో శనివారం ఉదయం తొమ్మిది గంటల నుంచి న్యాయ విజ్ఞాన సదస్సుతోపాటు వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని స్థానిక తహసీల్దార్ ఎం.వి.కె.ఎస్.రవి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ జునైద్ అహ్మద్ మౌలానా ఆధ్వర్యంలో వీటిని నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు.

కొత్తమ్మతల్లి హుండీల ఆదాయం లెక్కింపు

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి గుడి, స్థానిక రెడ్డిక వీధిలోని మల్లేశ్వరస్వామి ఆలయాల హుండీల ఆదాయాన్ని శ్రీకాకుళం దేవదాయశాఖాధికారి జి.వి.బి.ఎస్.రవికుమార్ పర్యవేక్షణలో శుక్రవారం చేపట్టారు. కొత్తమ్మతల్లికి 42 రోజులకు రూ. రెండు లక్షల 59 వేలు, మల్లేశ్వరాస్వామికి 502 రోజులకు రూ. 87,165 ఆదాయం వచ్చినట్లు ఆలయాల ఈవో వి రాధాకృష్ణ తెలిపారు.

వైభవంగా ఆలయ ప్రతిష్ట పూజలు

ఇచ్ఛాపురం రూరల్: సన్యాసిపుట్టుగలో శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వెంకటేశ్వస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమ పూజలు వైభవంగా జరుగుతున్నాయి. వేదపండితులు ఆరవెల్లి సీతారామాచార్యులు, శాంతాచార్యులు ఆధ్వర్యంలో భక్తులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. హరేరామ హరేకృష్ణ భక్త బృందాలచే హరినామ సంకీర్తనలతో గ్రామం పులకించిపోయింది. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాదాన్ని చేశారు.

గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

వజ్రపుకొత్తూరు రూరల్: అక్కుపల్లిలోని మత్స్యకార గురుకుల పాఠశాలలో ఐదో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పాపారావు ఓ ప్రకటనలో తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు చెందిన 40 మంది విద్యార్థులకు ప్రవేశం ఉంటుందన్నారు. ఆసక్తి, అర్హత ఉన్నవారు ఈ నెల 31వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

బాక్స్ టెండర్ల ద్వారా ఆశీల వసూళ్లు ఖరారు

ఇచ్ఛాపురం: పురపాలక సంఘంలోని దినవారి బజారు, వీధిగుత్తల ఆశీలు వసూలు కోసం బాక్స్‌టెండర్లను ఆహ్వానించినట్లు కమిషనర్ ఎన్.రమేష్ తెలిపారు. వాస్తవంగా ఆశీల వసూళ్ల కోసం గత నెల 21వ తేదీన బహిరంగ వేలం నిర్వహించగా.. పిట్ట బైరాగి 23,01,000 రూపాయలకు దక్కించుకున్నారు. అయితే మున్సిపాలిటీకి అనుకున్నంత ఆదాయం రాకపోవడంతో కౌన్సిల్ సభ్యులు పాటను రద్దు చేసింది. దీంతో పురపాలకసంఘం నిబంధనలను అనుసరించి సర్కారివారి పాటగా 23,15,000 రూపాయలుగా నిర్ణయించి బాక్స్ టెండర్లను ఆహ్వానించింది. ఈ బాక్స్‌టెండర్లను శుక్రవారం సాయంత్రం పరిశీలించగా దాట్ల నూకమ్మ 30,50,555 రూపాయలతో దినవారిబజారు, వీధిగుత్తల ఆశీలు వసూలు చేసుకోవడానికి అర్హత పొందినట్టు కమిషనర్ ఓ పత్రికా ప్రకటనలో తెలిపారు. అలాగే కమేళా గుత్తను 1,32,000 రూపాయలతో బాక్స్‌టెండర్ ద్వారా పిట్ట బైరాగి సొంతం చేసుకున్నారు.

టెక్కలి వైఎస్సార్‌సీపీ కమిటీల నియామకం

టెక్కలి: ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు టెక్కలి నియోజకవర్గంలో మండల, పట్టణ కమిటీల నియామకాలను పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది.

టెక్కలి మండలం: అధ్యక్షునిగా కిల్లి అజయ్ కుమార్, ఉపాధ్యక్షులుగా యోగేశ్వర్‌రెడ్డి, పిట్ట సుధాకర్, జనరల్ సెక్రటరీలుగా గూన భానూజీ రావు, జనపాన తిరుమలరెడ్డి, సంపతిరావు హరినారాయణ, కార్యదర్శులుగా పేడాడ శ్యామలరావు, బమ్మిడి గోవిందరావు, బోళ్ల భాస్కర్రావు, సంపతి రావు ఉమాపతి, పోలాకి లక్ష్మి, కోశాధికారిగా దల్లి లోకేశ్వర్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా వాన అప్పన్న, బగాది డిల్లేశ్వరరావు, తుంటు జగ్గారావు, పట్నాన జోగారావు, బొంగు బైరాగి, నంబాళ్ల కృష్ణ, తమ్మినేని శ్రీను, యర్ర రాజు, పోలాకి వీర వసంత్, బుసకల శ్రీను, కొర్ను సింహాచలం, దాసరి చలపతిరావు, బందపల్లి ఝాన్సీ, గూన శ్రీను, పాలిన చంద్రయ్య నియమితులయ్యారు.

టెక్కలి టౌన్: పట్టణ అధ్యక్షుడుగా తమ్మన్నగారి కిరణ్, ఉపాధ్యక్షులుగా దుప్పల శ్రీను, ఉర్జాన శంకర్, జనరల్ సెక్రటరీగా నూనెల సోమేశ్వరరావు, దివ్వల పోలయ్య, సత్తారు ఉగాది, కార్యదర్శులుగా కూన కనకరాజు, వాకాడ లక్ష్మీనారాయణ, గంటంశెట్టి పాపారావు, ధవళ కుశుడు, సత్తారు సురేష్, కోశాధికారిగా వి.అశోక్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా గయా గోపినాథ్ బెహరా, కిల్లి చంద్రయ్య, వేణు, హనుమంతు లక్ష్మణరావు, నాగళ్ల శంకర్రావు, ఆట్ల రవి, బర్ల కార్తీక్, ప్రసాద్ ప్రధానరావు, చలపాకుల చంటి, శివ, జోగి చిన్నారావు, బమ్మిగి గురివినాయుడు, పీత రమణబాబు, కింతలి తిరుమలరావు, మదీన్.

కోటబొమ్మాళి: అధ్యక్షుడుగా నూక సత్యరాజ్, ఉపాధ్యక్షులుగా గురువెల్లి గోవిందరావు, తోట నందిని, జనరల్ సెక్రటరీలుగా బొడ్డు అప్పన్న, సింగూరు నారాయణరావు, కల్లి విశ్వనాథ్‌రెడ్డి, కార్యదర్శులుగా నేతింటి అప్పలస్వామి, మెండ కల్యాణి, హనుమంతు శేషగిరి, వాన విజయలక్ష్మి, వెలమల శాంతారావు, కోశాధికారిగా సకలాభక్తుల శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా గిన్ని ఆనందరావు, సంపతిరావు జనార్ధన్‌రావు, తమ్మినేని కనకారావు, మూల రామారావు, కెల్లి లచ్చన్న, దుప్పల మోహన్‌రావు, కరకవలస పున్నయ్య, మామిడి భాస్కర్రావు, వాన ఆదినారాయణ, గుట్ల లక్ష్మణరావు, సాప మాధవరావు, దుక్క వెంకట్రావు, కల్ల యర్రయ్య, కోట నర్సింహమూర్తి, బెవర ఆనందరావు.

సంతబొమ్మాళి: అధ్యక్షుడుగా కోత సతీష్, ఉపాధ్యక్షులుగా జె.దశరథరెడ్డి, గంట ఈశ్వరరావు, జనరల్ సెక్రటరీగా సూరాడ వెంకటేష్, రెయ్యి ప్రసాద్ రెడ్డి, బుసకల సీతారాం, కార్యదర్శులుగా దాసరి మోహన్‌రావు, పిట్ట పాపారావు, మార్పు అశోక్ చక్రవర్తి, కళింగపట్నం నాగరాజు, టి.నారాయణరావు, కోశాధికారిగా తంగి బాబూరావు, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా తిప్పాన రమణారెడ్డి, పంగ రామయ్య, సైన గురువులు, మంకు సింహాచలం, జీరు రాంబాబు, అంగ అప్పారావు, దుక్క అప్పారావు, కొమర రామారావు, గద్దెయి భాస్కర్రావు, కర్రె సింహాచలం, చాట్ల అప్పలరాజు, కొన్న శ్రీరాములు, దీపాలి శారద, పేడాడ చంద్రకుమారి, కళింగపట్నం లక్ష్మి.

నందిగాం: అధ్యక్షునిగా తమిరె ఫాల్గుణరావు, ఉపాధ్యక్షులుగా బొమ్మాళి గున్నయ్య, వజ్జల శ్యామసుందరరావు, జనరల్ సెక్రటరీలుగా అట్టాడ శ్రీనివాసరావు, కొల్లి శ్రీరాములు, చింతాడ శ్రీనివాస్, కార్యదర్శులుగా లోళ్ల వైకంఠరావు, కణితి కేశవరావు, సూరపు పోలయ్య, పరశురాం ప్రేమకుమారి, తమిరె పుణ్యావతి, కోశాధికారిగా పోలాకి చిరంజీవులు, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా తమ్మినేని విజయ, పిట్ట శ్రీనివాసరావు, గున్న సంజీవరావు, సనపల రమేష్, నీలాపు వెంకటరమణ, బార్నాన జోగారావు, తిర్లంగి వెంకట్రావు, లండ సూర్యం, పినకాన తులసయ్య, ఈగల సిమ్మయ్య, బొంగి డిల్లేశ్వర్రావు, సర్వశిద్ధి వెంకట్, ఆగూరు చిరంజీవులు, మెట్ట భాస్కరరావు, పట్నాన రాము.

కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శిబిరం

కాశీబుగ్గ: మున్సిపాలిటీ మూడోవార్డు పెంటిపద్ర గిరిజన గ్రామంలో ఎన్ఎస్ఎస్ శిబిరం కొనసాగుతోంది. ఇందులో భాగంగా కాశీబుగ్గ ఎస్‌బీఎస్‌వైఎం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి.ప్రవీణకుమారి పర్యవేక్షణలో గ్రామ వీధుల్లో మొక్కలను నాటి సంరక్షణ చర్యలు చేపట్టారు. అలాగే కాలువల్లో పూడికలను తొలగించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్-3 పీవో పి.ఆనందరావు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో పాల్గొనరాదు



సమావేశం నిర్వహిస్తున్న తహసీల్దార్

పలాస: మండలంలో మల్టిపుల్ డిస్పెన్సరీ యూనిట్ ఆపరేటర్లు (ఎండీయూ)గా పనిచేస్తున్న వారంతా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందువల్ల ప్రచారాల్లో పాల్గొనరాదని పలాస తహసీల్దార్ ఎస్.ఎస్.వి.ఎస్.నాయుడు అన్నారు. ఎండీయూ ఆపరేటర్లతో తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేషను డీలర్లు, ఆపరేటర్లు కూడా ప్రభుత్వ ఉద్యోగుల కింద లెక్కేనని చెప్పారు. ఎన్నికల నిబంధనలను పాటించాలని, లేకపోతే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ రవి పాల్గొన్నారు.

రక్తదానంపై అవగాహన కల్పించాలి



రక్తదానం చేస్తున్న విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్య ప్రతినిధులు

టెక్కలి: స్వచ్ఛంద రక్తదానంపై మరింత అవగాహన కల్పించే విధంగా విద్యార్థులు కృషి చేయాలని టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు అన్నారు. కళాశాలలో రెడ్‌క్రాస్ సౌజన్యంతో శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో భాగంగా 160 యూనిట్లు రక్తాన్ని సేకరించారు. విద్యార్థులంతా స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదాతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జాతీయ అవార్డు గ్రహీత పి.చైతన్య, కళాశాల కార్యదర్శి టి.నాగరాజు, ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డీన్ డి.విష్ణుమూర్తి, ఎన్ఎస్ఎస్ పీవో బి.బలరాం, వైద్యులు కె.శ్రీనివాస్, జ్యోత్స్నరాణి పాల్గొన్నారు.